స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 16 18-4-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
డా॥ SK. మహమ్మద్ ఆలి
ఫోన్ : 0861 - 2340032

a ... hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# మహిళా మేయర్ మీద దుశ్శాసన దౌష్ట్యం



మేయర్ పైట పట్టి చీర లాగడానికి ప్రయత్నిస్తున్న మహిళా కార్పొరేటర్లు.

నెల్లూరు కార్పొరేషన్ రాజకీయాలు మరీ భ్రష్టు పట్టిపోతున్నాయి. నీచం అనే పదం కూడా సరిపోని రీతిలో దిగజారి పోతున్నాయి. ఆట వికతకు, అనాగరికతకు దర్పణంగా మారి పోతున్నాయి. తనకు ఇష్టురాలైన భానుశ్రీని మేయర్ పదవిలో కూర్చో బెట్టాలన్న ఒకే ఒక్క కోరికతో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి సాగిస్తున్న అసభ్య పోకడలు పౌర సమాజం సిగ్గుతో తల దించుకోవల్సిన దుస్థితిని ప్రేరేపిస్తున్నాయి.

మేయర్ పులిమి శైలజ మీద హేయమైన రీతిలో దాడి చేశారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. 16తేది సాయంత్రం కార్పొరేషన్ సమావేశంలోనే బరితెగింపుగా జరిగిన ఈ దాడిలో పులిమి శైలజ తీవ్రమైన మానసిక వత్తిడికిలోనై స్పృహ తప్పి పడి పోయారు. అంబులెన్స్ తెప్పించి, ఆస్పత్రికి తరలించవల్సి వచ్చింది. ఇప్పుడామె పొగతోటలోని, మురళీశంకరరెడ్డి హృద్రోగ ఆస్పత్రిలో, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారు. మానసిక ఒత్తిడికి తోడు, కడుపు లోపల అంతర్గత గాయాలకు వైద్యం చేస్తున్నారు డాక్టర్లు.

నెల్లూరు చరిత్రలోనే ఇంత దారుణం ఎప్పుడూ జరగలేదు. దుర్యోధన సభలో ద్రౌపదీ పరాభవ దృశ్యాలు కళ్ల ముందు నిలిపారు వివేకానందరెడ్డి అనుచరులు. ఒక పథకం ప్రకారం, ముందుగా రచించుకున్న వ్యూహం ప్రకారం జరిగిందీ ఘోరం. సమావేశానికి ముందు కాంగ్రెస్ కార్పొరేటర్లందరూ ఎమ్మెల్యే ఇంట్లో అంతరంగిక సమావేశం జరిపారు. చవకబారు క్రైమ్ సినిమాలో రామిరెడ్డి వంటి విలన్లను తలపింపచేస్తూ కార్పొరేటర్లందరికీ ఎవరు ఏమి చేయాలో నేర్పించారట. మేయర్‌ను ముందుగా మహిళా కార్పొరేటర్లు చుట్టుముట్టాలని, వారి వెనుక నుంచి మగ కార్పొరేటర్లు బల ప్రయోగం చేయాలని, ఆ దెబ్బలకు భయపడి మేయర్ పదవికి ఆమె అక్కడికక్కడే రాజీనామా చేసే తీరులో భయానక పరిస్థితి సృష్టించాలని ఆదేశించాడట. ఆయన ఆజ్ఞను అక్షరాలా ఆచరించారు కార్పొరేటర్లు.

సమావేశం ఏర్పాటు చేసింది బడ్జెట్ ఆమోదం కోసం. బడ్జెట్ మీద చర్చ అంటే, గొడవకు ఆస్కారం వుండదు కాబట్టి, కార్పొరేటర్ పిండి సురేష్ ముందుగా లేచి బడ్జెట్ పక్కన పెట్టి, మేయర్ నిలిపి వేసిన కాంట్రాక్ట్ పనుల సంగతి తేల్చాలని పేచీ పెట్టాడట. ఆనం జయకుమార్‌రెడ్డి, సన్నపరెడ్డి పెంచలరెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, సంక్రాంతి కళ్యాణ్ వంటి కాంగ్రెస్ కార్పొరేటర్లందరూ కలిసి రచ్చ మొదలు పెట్టారు. డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు దీనికి అభ్యంతరం చెప్పి, బడ్జెట్ మీద చర్చ జరగాలని కోరారట. అందరూ ఆగం చేసి ఆయన నోరు మూయించి వేశారు. సమావేశం జరిగే పరిస్థితి కన్పించక పోవడంతో, పదిహేను నిముషాలు వాయిదా అని ప్రకటించి, మేయర్ పులిమి శైలజ వేదిక దిగబోయారు. ముందుగా అనుకున్న వ్యూహం ప్రకారం జ్యోతి, షాలిని, సుభాషిణి, భానుశ్రీ, జరీనా సుల్తానా తదితర మహిళా కార్పొరేటర్లు ఆమెను చుట్టుముట్టి కదలనివ్వకుండా నిలేశారు. వారి వెనుక నుంచి మగ కార్పొరేటర్లు మేయర్‌ను నలిపి వేయ చూశారు. ఈ గందరగోళంలో ఒక మగ కార్పొరేటర్ మేయర్ చీర పట్టుకుని లాగడంతో, పైటకు పెట్టుకున్న పిన్ను వూడిపోయి, పైట జారి పడి పోయింది. ఒక ప్రక్క ఈ పరాభవం, మరొకప్రక్క మహిళా కార్పొరేటర్లు చేతులు, కాళ్లతో ఒత్తడంతో మేయర్‌కు

తరువ 16వ పేజీలో

స్వర్గీయ శంకర్‌లాల్ జైన్‌గారి స్వప్నసాకారం
జైన్ సిల్వర్ ప్యాలెస్ వారి కొత్త బంగారు లోకం.
దక్షిణాంధ్రలోనే అతి పెద్ద గోల్డ్, డైమండ్ & సిల్వర్‌షాపి
గొప్ప ప్రారంభం 23-04-2008 బుధవారం
ఉదయం 11-00 గంటలకు
ప్రారంభకులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
నెల్లూరు శాసనసభ్యులు
JAIN GOLD
A Unit of Jain Silver Palace
GOLD . DIAMOND . SILVER SHOPEE
Opp. Hotel Shivam Jewel Junction
Acharistreet, Z.P office center
Nellore. Ph : 2319131, 2319132
jaingold171@yahoo.co.in
గతంలో లేని, మరెన్నడూ రాని ప్రారంభోత్సవ ఆఫర్‌లు - కానుకలు
మొదటి బహుమతి 5 కిలోల వెండి!*
రెండవ బహుమతి 4 కిలోల వెండి!*
మూడవ బహుమతి 3 కిలోల వెండి!*
నాలుగో బహుమతి 2 కిలోల వెండి!*
ఐదవ బహుమతి 1 కిలోల వెండి!*
15 కిలోల వెండి మీ స్వంతం!
ప్రతి రూ. 5000/- కొనుగోలుపై ఉచిత లక్కీడ్రా కూపన్ పొందండి!
డ్రా నందు 15 కిలోల వెండిని మీ స్వంతం చేసుకోండి !!
ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే
అందరికీ ఇదే మా ఆహ్వానం....
మణిలాల్‌జైన్ - నరేంద్రజైన్

నెల్లూరీయుల జ్ఞానతృష్ణకు సౌందర్యదృష్టికి ఒక చక్కటి నెలవు
ప్రభవ
పొగతోట-నెల్లూరు. ఫోన్: 2323167, 2329567
పుస్తకాలు కళ హస్తకళ సంగీతం చేనేత బొమ్మలు కానుకలు

# సబ్ స్టేషన్ల నిర్వహణలో అవినీతి అక్రమాలు!

**జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్లకు అప్పగించే విషయంలో విద్యుత్‌శాఖాధికారులు భారీస్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు.**

కాంట్రాక్టర్లతో ముందుగానే ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. ఒక్కో కాంట్రాక్టర్ నుంచి వేలాది రూపాయలు లంచాలుగా తీసుకుంటున్నారు. అధికారులకు లంచాలు ఇవ్వడంతో సబ్‌స్టేషన్ల నిర్వహణ లోపభూయిష్టంగా వుంది. అత్యవసర సమయంలో సబ్ స్టేషన్ల వద్ద ఎవరూ అందుబాటులో వుండక పోవడంతో సమీప గ్రామాల ప్రజలు విద్యుత్ సరఫరా ఆగి ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుంది.

> జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్లకు అప్పగించడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సిబ్బంది నియామకాల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఈ మొత్తంలో కొంత ట్రాన్స్‌కో అధికారులకు పంచి 'జల్సా' చేస్తున్నారు.

సబ్‌స్టేషన్లలో కాంటాక్ట్ పద్ధతిపై విధులు నిర్వహించే వారి నుంచి కాంట్రాక్టర్లు, కాంట్రాక్టర్ల నుంచి ఎఇలు, ఎడిఇ, డిఇలు ఒకరి నుంచి ఒకరు ప్రతినెల మామూళ్లు గుంజుకుంటున్నారు.

అనుభవంలేని వారిని సబ్ స్టేషన్‌లో నియమించడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు విద్యుత్ అంతరాయం కలిగినపుడు ఇబ్బందులు పడక తప్పడం లేదు.

జిల్లాలో నెల్లూరు, కావలి, గూడూరు, ఆత్మకూరు డివిజన్లలో 80 సబ్‌స్టేషన్లు వున్నాయి. 16 సబ్ డివిజన్లలో 16 మంది ఎడిఇలు, 80 మంది ఎఇలు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరి పనితీరును ట్రాన్స్‌కో ఎస్ఇ పర్యవేక్షిస్తుంటారు.

ఒక్కో సబ్‌స్టేషన్లో అయిదుగురు ఉద్యోగులు షిఫ్ట్ పద్ధతిలో 24 గంటలు విధులు నిర్వహించాలి. వీరిలో నలుగురు ఐటిఐ, ఎలక్ట్రికల్ డిప్లొమో చేసిన వారు కాగా, మరొకరిని వాచ్‌మెన్‌గా నియమించుకుంటారు కాంట్రాక్టర్లు.

ఐటిఐ, ఎలక్ట్రికల్ డిప్లొమో చేసిన వారికి నెలకు 3,640 రూపాయలు, వాచ్‌మెన్‌కు 2,886 రూపాయలు వేతనంగా చెల్లిస్తారు. సబ్‌స్టేషన్ నిర్వహణ బాధ్యతలను కాంట్రాక్టర్ చూసుకోవాలి. ఏదైనా అనివార్య పరిస్థితుల్లో విధులకు సిబ్బంది హాజరు కాకుంటే రోజుకు 500 రూపాయల వంతున అపరాధ రుసుం ట్రాన్స్‌కోకు చెల్లించాల్సి వుంటుంది.

అయితే ఇది ఎక్కడా అమలు జరగడం లేదు. సిబ్బంది విధులకు వచ్చినా, రాకపోయినా యథాతథంగా జరిగిపోతుంది. సబ్‌స్టేషన్ నిర్వహణ నిమిత్తం ప్రతి సంవత్సరం విద్యుత్‌శాఖ టెండర్లు ఆహ్వానిస్తుంటుంది. టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిబంధనల ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలి.

సబ్‌స్టేషన్ నిర్వహణ నిమిత్తం సిబ్బంది నియామకంలో కాంట్రాక్టర్లదే కీలక నిర్ణయం. సంవత్సర కాలం పాటు అమలులో వుండే ఈ టెండర్‌కు భారీ స్థాయిలో టెండర్లు రావడం, ఇందుకు రాజకీయ పైరవీలు కూడా అదే స్థాయిలో జరుగుతుంటాయి.

టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ సిబ్బంది నియామకానికి సంబంధించి నిరుద్యోగుల నుంచి వేలాది రూపాయలు తీసుకుంటుంటారు. సంవత్సర కాలంపాటు మాత్రమే ఉద్యోగం వుంటుందన్న విషయం తెలియని నిరుద్యోగులు కాంట్రాక్టర్ అడిగిన మొత్తాన్ని వెనుకాముందు ఆలోచించకుండా చేతుల్లో పెడుతున్నారు.

తీరా ఉద్యోగంలో చేరిన తర్వాత అసలు విషయం తెలుసుకొని లబోదిబోమంటున్నారు. ఉద్యోగం కోసం వసూలు చేసిన మొత్తంలో కొంత



భాగం ట్రాన్స్‌కో అధికారులకు ముట్టచెబుతుంటారు కాంట్రాక్టర్లు. అధికారులకు ముడుపులు ఇవ్వకుంటే ఏదో ఒక కారణం చూపి బిల్లులు నిలిపి వేస్తుంటారు.

దీంతో ఎందుకొచ్చిన ఇబ్బంది అనుకుని కాంట్రాక్టర్లు అధికారులను సంతృప్తి పరుస్తుంటారు. సబ్‌స్టేషన్ల పనితీరును పర్యవేక్షించి లోపాలను సరిదిద్దాల్సిన సంబంధిత డిఇలు వాటి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. సెక్షన్ ఎఇలపై బాధ్యతలు వదిలేసి స్వంతపనులపై దృష్టి సారిస్తుంటారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సబ్‌స్టేషన్ల నిర్వహణ లోపభూయిష్టంగా వుంటుంది.

ఒక దఫా టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మరుసటి సంవత్సరంలో కూడా టెండర్ పొందుతుంటాడు. ఇందుకు అధికారులు అన్ని విధాలుగా సహకరిస్తూ ఇతరులకు అవకాశం లేకుండా చేస్తుంటారు.

## విద్యుత్ శాఖ పనితీరు బాగా లేదు

జిల్లా వ్యాప్తంగా ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చాల్సిన బాధ్యత విద్యుత్‌శాఖపై వుంది. అధికారులు మాత్రం ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. విద్యుత్ సక్రమంగా సరఫరా లేకపోవడం లైన్లు సరిగా లేకపోవడం, స్తంభాలు క్రిందకు ఒరిగిపోవడం, లో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

పట్టణ ప్రాంతాలలో పై సమస్యలు కొంతమేరకు పరిష్కారం అవుతున్నా గ్రామీణ ప్రాంతాలలో మాత్రం సమస్యలు పరిష్కరించే దిక్కు కనిపించడం లేదు. ఏదైనా కారణం చేత ఒక నెల విద్యుత్ బిల్లు చెల్లించకపోతే ఆఘమేఘాల మీద వచ్చి సర్వీసును తొలగిస్తుంటారు సిబ్బంది.

జిల్లా వ్యాప్తంగా 8,41,106 విద్యుత్ సర్వీసులున్నాయి. వీటిలో గృహ వినియోగదారులు 6,41,146, వాణిజ్య వినియోగదారులు 54,923, పారిశ్రామిక వినియోగదారులు 33,004, కుటీర పరిశ్రమలు 830, వ్యవసాయ సర్వీసులు 1,01,696, వీధిలైట్లు, మంచినీటి పథకాల సర్వీసులు 5,585, సాధారణ వినియోగదారులు 3,699, హెచ్.టి వినియోగదారులు 223 సర్వీసులు వున్నాయి.

రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన పథకం ద్వారా, ఉచిత విద్యుత్ పథకం అమలు, సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్ల ఏర్పాటు వంటి

తరువాయి 14వ పేజీలో



# కలువాయిలో మాస్ కాపీయింగ్

ఇటీవల ముగిసిన పదవ తరగతి పరీక్షలు పైకి ప్రశాంతంగా జరిగినట్లు కన్పించినా జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అన్ని పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు, సిబ్బంది ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో మరీ బరితెగించి పబ్లిక్‌గా మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారు. లంచాల గడ్డి మేసిన టీచర్లు, సిబ్బంది కారణంగా కష్టపడి చదివిన విద్యార్థులు నష్టపోవాల్సి వచ్చింది. కలువాయిలోని జడ్పీ, విశ్వం హైస్కూళ్లలో అంతా మాస్ మయమైంది. ఉపాధ్యాయ సంఘ నాయకులు, రాజకీయ నాయకుల స్వార్థం, విద్యాశాఖ అధికారులను నోరు మెదపకుండా చేసింది. చదివిన స్కూల్‌లోనే విద్యార్థి పరీక్షలు వ్రాస్తుండడంతో విశ్వం స్కూలు విద్యార్థిని స్క్వాడ్ గుర్తించి మరొక పాఠశాలకు మార్చినా రాజకీయ నాయకుడు తన కుమారుడి కోసం అధికారులను బెదిరించి విశ్వం స్కూల్‌లోనే పరీక్ష రాసేలా చక్రం తిప్పాడు. తన కుమారుడికి తప్ప మరెవరికీ మండలంలో ఫస్టుర్యాంకు రాకూడదన్న ఉద్దేశ్యంతో బరితెగించి ప్రవర్తించాడు. దీనికి ఒక టీచర్, విలేకరి సహకారం తీసుకొని నానా రభస చేసి అనుకున్నది సాధించారు. రాజకీయ నాయకుని ప్రవర్తన, కుమారుడి కోసం దిగజారిన వైనాన్ని చూసిన ఇతర విద్యార్థులు, తల్లిదండ్రులు కష్టపడి చదివిన తమ బిడ్డల పరిస్థితి ఏమిటి అని వాపోతున్నారు.

**టెన్త్ పరీక్షల్లో లెక్కలేనన్ని అక్రమాలు**

# జాఫర్ సాహెబ్ కాల్వ పనులకు మోక్షం

జాఫర్‌సాహెబ్ కెనాల్ పరిధిలో గల కాలువ ప్యాకేజీ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాల్లో కెనాల్ మరమ్మత్తు పనులు గత కొంత కాలంగా ప్రారంభం కాక నిలచిపోయి వున్నాయి. శాసనసభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో మరమ్మత్తు పనులకు 47 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఇందుకూరుపేట సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశమై రెండు మండలాల సాగు నీటి సంఘం అధ్యక్షులు పై విధంగా తీర్మానం చేశారు. జాఫర్‌సాహెబ్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పరిధిలోని కోడూరు కాలువ మరమ్మత్తుల కోసం ఇప్పటికే 5కోట్ల 40లక్షలు మంజూరై వున్నాయి. వరిగొండ కాలువ పనులకు టెండర్లు సిద్ధంకాగా, లేబూరు కాలువ పనులకు టెండర్లకు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రానందున పాత కాంట్రాక్టర్లకే కాలువ మరమ్మత్తు పనులు అప్పగించాలని ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర రెడ్డి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను ఆదేశించారు. పెన్నాడెల్టా ఆధునీకరణ నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం, రెండవ పంటకు నీరందించాలన్న లక్ష్యంతో ప్రారంభిస్తున్న ప్యాకేజీ పనుల వల్ల ఎంత మేర తమకు లబ్ది చేకూరుతుందోనని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**“ 47 కోట్ల రూపాయలు విడుదల ”**

## కువైట్ మొగుడి దురాగతం

కట్టుకున్న మొగుడే కాలయముడై దారుణంగా హతమార్చిన సంఘటన వెంకటగిరి పట్టణంలో జరిగింది. స్వర్ణలత, సిద్ధారెడ్డిల కువైట్‌లో పరిచయం పెళ్ళికి దారి తీసింది. వీరిరువురు కువైట్‌లోనే వివాహం చేసుకొన్నారు. స్వర్ణలతకు దక్కిలి మండలం వెలికల్లకు చెందిన నరసారెడ్డితో; సిద్ధారెడ్డికి వెంగమనాయుడుపల్లికి చెందిన యువతితో వివాహం జరిగి వుండింది. భర్త చనిపోవడంతో పుట్టింటికి వచ్చిన స్వర్ణలత పేదరికాన్ని అనుభవిస్తూ నాలుగురాళ్ళు సంపాదించుకొనేందుకు 15 సంవత్సరాల క్రిందట కువైట్ వెళ్లి బాగా గడించింది. అక్కడే సిద్ధారెడ్డి పరిచయం కావడంతో పెళ్లి చేసుకొంది. కువైట్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత సంపాదించిన సొమ్ముతో స్వర్ణలత వెంకటగిరిలో స్థిరపడి ఆస్తులు కూడగట్టుకొంది. తల్లి దగ్గర వుంటున్న స్వర్ణలత తన చెల్లెలిని, చెల్లెలి భర్తను కువైట్‌కు

తరువ 14వ పేజీలో

# ఉదయగిరిలో ఉపాధి 'స్వాహా'

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం వల్ల పేదలకు న్యాయం జరిగే విషయం అటుంచితే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నట్లు సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు దోచుక తింటున్నారన్నది జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న పథకాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుంది. జీవనోపాధికి ఎక్కువ సంఖ్యలో ప్రజలు వలస వెళ్లే ఉదయగిరి నియోజకవర్గంలోనూ చాప క్రింద నీరులా ఉపాధిహామి పథకానికి తూట్లు పొడిచి పందికొక్కుల్లా అందినంత బొక్కుతున్నారు నాయకులు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనికి ఆహార పథకం పనులకు వచ్చిన వేలాది మెట్రిక్ టన్నుల బియ్యాన్ని నల్ల బజారుకు తరలించి తెలుగుదేశం నాయకులు రాత్రికిరాత్రి కోటీశ్వరులైన విషయం తెలిసిందే. టిడిపి నాయకులను ఆదర్శంగా తీసుకొన్న కాంగ్రెస్ చోటాలు ఉపాధిహామి పథకాన్ని తమ జేబులు నింపుకొనేందుకు రకరకాల ఎత్తులు వేస్తున్నారు. పని లేని కూలీలను గుర్తించి జాబ్ కార్డులు ఇచ్చి ఏడాదిలోపు వందరోజుల పని చూపాలని ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందిస్తే ఆ ఆదేశాలను తుంగలో తొక్కి తమకు తోచిన వారి పేర్లతో తప్పుడు జాబితా చూపించి ఉపాధిహామి నిధులను వుట్రవుడియంగా దిగమింగుతున్నారు. ఈ పథకం అమలు కోసం మండలస్థాయిలో ఎంపిడిఓ, ఇందిర క్రాంతి పథకం అధికారులు, జిల్లా స్థాయిలో నీటి నిర్వహణ సంస్థ అధికారులు పరిశీలకులుగా వున్న స్వాహా పర్వాన్ని అడ్డుకోలేక పోతున్నారు. కొందరు అధికార్లకు ఈ అవినీతి పర్వంలో భాగం వుండడంతో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంది.

**అధికార్ పార్టీ నాయకుల చేతివాటం**

# ఆమ్ ఆద్మీలోనూ అక్రమాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆమ్ ఆద్మీ పేరుతో ప్రవేశపెట్టిన భీమా పథకం ఎంపికలో అక్రమాలు చోటుచేసుకొంటున్నాయి. నిరుపేదలైన వారు జీవనాధారం కోల్పోయినపుడు వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది. జిల్లా వ్యాప్తంగా 1,37,466 కుటుంబాలకు లబ్దిచేకూర్చాలని అధికారులు నిర్ణయించారు. ఉపాధి హామి పథకం క్రింద లబ్దిదారుడు జాబ్ కార్డు కల్గి, సెంటు భూమి కూడా లేని వారై వుండాలి. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో వంద రూపాయలు, లబ్దిదారుడు మరో పదిరూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ప్రీమియం చెల్లించిన తర్వాత లబ్దిదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే అతని కుటుంబానికి 75 వేలు, సహజ మరణం అయితే 30 వేలు, పూర్తి అంగవైకల్యానికి 70వేలు వంతున సాయం అందిస్తారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, సంఘబంధం సభ్యులతో కమీటీలు లబ్దిదారులను ఎంపిక చేయాల్సి వుండగా పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. అనర్హులను జాబితాలో చేర్చడానికి అధికార పార్టీ నాయకుల అక్రమాలకు తెర తీస్తున్నాయి. ఎంపిక ఏక పక్షంగా జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వుండడంతో నాయకులు ఆడింది ఆటగా మారింది. ప్రభుత్వం ఉదాత్తంగా ప్రవేశపెట్టిన పథకం ప్రక్కదారి పడుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తుంది.

**పేదలనూ దోచుకొంటున్నారు**

## వెంకటగిరి భారీ బడ్జెట్

వెంకటగిరి పట్టణ అభివృద్ధికి మున్సిపాల్టీ భారీబడ్జెట్‌నే రూపొందించింది. 2008–2009కి సంబంధించి వార్షిక బడ్జెట్ 102 కోట్లతో ప్రవేశపెట్టారు. 31వ తేదీ కౌన్సిల్ ఆమోదం పొందిన ఈ బడ్జెట్‌లో సొంత వనరులపై వచ్చే రాబడికన్నా, ప్రభుత్వ గ్రాంట్లపైనే ఆధారపడి రూపొందించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు, మురికివాడల అభివృద్ధికి 85 కోట్లు, రాజీవ్ నగరబాటకు 2కోట్లు రాగా, మరో 3కోట్ల నిధులు ఇతర పనులు చేపట్టను రానున్నాయన్నారు. గత ఏడాది బడ్జెట్ నిధుల కేటాయింపులో తక్కువ ఖర్చు కావడంతో రెండుకోట్ల మేర ప్రారంభ నిల్వ చూపిస్తున్నారు. వెంకటగిరి మున్సిపాల్టీ ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న నేపథ్యంలో ఇంత భారీ మొత్తంలో బడ్జెట్ రూపొందించడం ఒక రికార్డు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో సొంత రాబడి పెంపొందించుకొని తద్వారా వెంకటగిరిని అభివృద్ధి పరచాలని కౌన్సిల్ సభ్యులు అభిప్రాయపడుతున్నా పాలక వర్గం మాత్రం ఆ వైపుగా చర్యలు చేపడుతున్న దాఖలాలు కన్పించడం లేదు.




స్వర్గీయ సోమిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

## చతుర్ధ వర్ధంతి

16-4-2008

కాలం కరిగి నీరవుతున్నా....
మా హృదయ ఫలకాలపై చెక్కిన
సజీవ శిల్పం మీ రూపం...
కాల గమనం కూడా మాన్పలేని గాయమిది
మీరు చూపిన ప్రేమ అప్యాయతలను
అశయాలను మననం చేసుకొంటూ...
అశృనయనాలతో... శ్రద్ధాంజలి ఘటిస్తూ...

అమ్మ
సోమిరెడ్డి హైమావతమ్మ

భార్య
సోమిరెడ్డి ప్రశాంతి

కుమారుడు
సోమిరెడ్డి అర్జున్‌రెడ్డి

కుమార్తె
సోమిరెడ్డి నీలిమా రెడ్డి

# స్నేహానికి మరణం లేదు



నాటక పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం.

**కామేశ్వరరావు స్మారక నాటక పోటీల్లో బాలసుబ్రహ్మణ్యం**

కామన్నగా ఆత్మీయంగా పిలుచుకొనే వై.కామేశ్వరరావు మరణించినా ఆయన పేరు మీద స్నేహితులు కామేశ్వరరావు మెమోరియల్ నాటక కళాపరిషత్ స్థాపించి గత పది సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో నాటక పోటీలను నిర్వహించడం తెలిసిందే. దశమ వార్షిక నాటక పోటీలను కామేశ్వరరావు ప్రాణ మిత్రుడు, ప్రఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏప్రెల్ 11న టౌన్‌హాల్‌లో ప్రారంభించారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్నేహానికి మరణం లేదు, కామన్నకు నటనంటే ప్రాణం, స్నేహానికి ప్రాణమిచ్చే కామయ్య కోసం మిత్రులందరం కలసి కళాపరిషత్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సంగీత దర్శకుడు సాలూరి వాసురావు, వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్‌లు మాట్లాడుతూ కామేశ్వరరావుతో తమకున్న అనుబంధాన్ని నెమరేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు మిత్రులు శేషగిరీశం, ఎస్ఆర్‌కె కృష్ణమూర్తి, హజరత్‌బాబు, మోహన్‌రావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు కార్పొరేషన్ ఆఫీసులో శిథిలావస్థలో మంచినీటి ట్యాంకర్.

# మూలనపడ్డ మంచినీటి ట్యాంకర్లు

**కార్పొరేషన్ అయ్యాక సాధించిన ప్రగతిది!**

నెల్లూరును కార్పొరేషన్ చేసామని నేతలు పెద్ద గొంతుతో సభలు, సమావేశాల్లో ఘనంగా ప్రకటిస్తుంటారు. కార్పొరేషన్ అవడం వల్ల నగర ప్రజలకు ఒనగూడిన అదనపు సౌకర్యాలేమిటో ఎవరికీ అంతుపట్టవు. కొళాయిల్లో మంచినీటి సరఫరా సక్రమంగా లేదు. నీళ్లు రాకుంటే ఆ ప్రాంతాలకు గతంలో మునిసిపల్ ట్యాంకర్లు వెళ్లి మంచినీటి సరఫరా చేసేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. మహా ఘనత వహించిన మన కార్పొరేషన్‌కు మూడు మంచినీటి ట్యాంకర్లున్నాయి. వీటిలో రెండు ట్యాంకర్లకు పర్మిట్‌లేదని రవాణా అధికారులు సీజ్ చేశారు. మరో ట్యాంకర్ మరమ్మత్తులకు గురయ్యింది. దీంతో అత్యవసర సమయాల్లో ప్రజలకు నీటి సరఫరా చేసే దిక్కులేకుండా పోయింది. తీవ్ర మంచినీటి సమస్య ఎదుర్కొంటున్న నగర శివారు ప్రాంతాలకు పూండ్ల వెంకురెడ్డి చారిటబుల్ ట్రస్ట్, చిన్మయామిషన్ నేతృత్వంలో నడిచే ట్యాంకర్లు నీటి సరఫరా చేస్తున్నాయి. మామూలుగా ఏదైనా అవసరం పడితే నెల్లూరు ప్రజలు కార్పొరేషన్‌కు 250 రూపాయలు చెల్లిస్తే ఇంటికి ట్యాంకర్ మంచినీళ్లు వచ్చేవి. ఇప్పుడు నీళ్లు అవసరమైతే 100 రూపాయలు కార్పొరేషన్‌కు డిడి కట్టి, మరో 600 రూపాయలు ప్రైవేట్ ట్యాంకర్‌కు చెల్లించి తీసుకోరావాల్సి వస్తుంది. రవాణాశాఖ కార్యాలయంలోని ట్యాంకర్లను విడిపించుకోలేని దుస్థితిలో కార్పొరేషన్ వుందంటే ప్రజల పట్ల వీరి చిత్తశుద్ధిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు.




కీ॥శే॥ బోగోల్లు నారాయణరెడ్డి గారు

నిర్యాణం : 23.4.1995 పదమూడవ వర్ధంతి : 23.4.2008

## సంస్మరణ

మా తండ్రి

**బోగోల్లు నారాయణరెడ్డి గారి**

పదమూడవ వర్ధంతి సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు

శాంతి చేకూరాలని ఆశిస్తూ...

**బి.మోహన్‌రెడ్డి**

Architect & Engineer

Mohan Architects (P) Ltd., Chennai.

ఫోన్: 24510157

మరియు

కుటుంబ సభ్యులు



# రేడియం రాధాకృష్ణులు

సృష్టిలో అందమైనది ప్రేమేనంటారు ఎవరైనా. అక్షరాల ఆ ప్రేమ భావన సాకారం చేసేది రాధాకృష్ణులే. పూర్వకాలం నుంచి ప్రేమకు ప్రేమభావనకు ప్రతీకగా వెలుగొందుతున్న రాధాకృష్ణులను ఆరాధించే వారు ఎందరో వున్నారు. ఏ చిత్రాకారులైనా, కళాకారులైనా బొమ్మలు వేసే ఎవరైనా అప్రయత్నంగా ప్రేమైక భావనలతో పరవశించే రాధాకృష్ణుల బొమ్మలు గీస్తుంటారు. వారి మనో ఫలకాలపై ఎప్పుడు ప్రేమ అనగానే మదిలో కల్గిన ఆలోచనలకు రూపమిస్తే అవి రాధాకృష్ణుల ప్రతి రూపాలవుతాయి. బొమ్మలు వేయడమే వృత్తిగా, జీవనభృతిగా పెట్టుకొన్న కళాకారులే కాదు ప్రతి ఒక్కరూ ప్రేమతత్వానికి రాధాకృష్ణుల బొమ్మలనే గుర్తుంచుకొంటారు. గృహాలలోనూ, కార్యాలయల్లోనూ అందమైన రాధాకృష్ణుల చిత్రాలు, ప్రతిరూపాలే కొలువు తీరి వుంటాయి. ఎవరైనా వేరే బొమ్మలు కొనడానికంటే రాధాకృష్ణుల బొమ్మలను కొనేందుకే మొగ్గుచూపుతారు, ఆసక్తి కనపరుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రేమతత్వానికి ప్రతి రూపంగా పూజలందుకొంటున్న రాధాకృష్ణుల బొమ్మలను తయారు చేయడంతోనే ఎంతో మంది కుటుంబాలను పోషించుకొంటున్నారు. చిన్న రాధాకృష్ణుల నుంచి పెద్ద పెద్ద రాధాకృష్ణుల విగ్రహాల వరకు అన్నీ రకాల బొమ్మలు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. బొమ్మల తయారీ విస్తృతమైన ఈ రోజుల్లో రాత్రి వేళల్లో సైతం కంటికి ఎంతో అందంగా కనిపించేలా వుండే రేడియంతో తయారైనా రాధాకృష్ణుల బొమ్మలు, గ్లాసువర్క్‌తో తయారుచేసిన రాధాకృష్ణుల బొమ్మలు, వుడ్‌తో తయారైనవి, మట్టితో చేసి అందంగా రంగులు వేసి తీర్చిదిద్దిన రాధాకృష్ణులు, ఇలా ఒకటేమిటి కొయ్యతో, అందంగా మన్నికైన రాధాకృష్ణులు ఎన్నోరకాలు, పింగాణితో చేసినవి షాపుల్లో కొలువుతీరి వుంటున్నాయి. వీటితో పాటు తైలవర్ణ చిత్రాలు, స్టిక్కర్లు సిద్ధంగా వున్నాయి. ఇళ్లలో అందంగా అలంకరించుకొనేందుకు కాక, మిత్రులకు, బంధువులకు బహుమతులుగా అందించేందుకు కూడా రాధాకృష్ణుల బొమ్మలను వినియోగిస్తున్నారంటే ఈ బొమ్మలను ఎంత క్రేజ్ వుందో అర్థం చేసుకోవచ్చు. రాజస్థాన్ ప్రతాప్‌ఘడ్‌కు చెందిన కళాకారులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ఈ బొమ్మలను తయారుచేస్తున్నారు. ఎంతో తేలికగా చూసేందుకు ఎంతో అందంగా వుండే ఈ బొమ్మల తయారీలో కళాకారుల నైపుణ్యం కొట్టొచ్చినట్లు కన్పడుతుంది.

# ఆవిరి పరికరాలతో హాయి





ముఖవర్చస్సును పెంపొందించేందుకు చేసే అన్ని రకాల ట్రీట్‌మెంట్లు, ఫేషియల్స్‌లో తప్పకుండా వినియోగించేది స్టీమ్‌ను ఉత్పత్తి చేసే పరికరాలు. వీటిని వేపరైజర్స్ అని అంటారు. చర్మంలోని మృతకణాలను, మూసుకుపోయిన స్వేద రంధ్రాలను తెరిపించేందుకు ఆవిరి అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. చర్మంలో దాగి వున్న మురికి, మలినాలను తొలగించి శుభ్రంగా వుంచేందుకు ఇవి ఎంతగానో దోహదపడుతాయి. ఈ వేపరైజర్స్‌లో పలు రకాలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఇళ్లలోనే వీటిని ఉపయోగించి ముఖానికి ఆవిరి పట్టేందుకు డొమెస్టిక్ వేపరైజర్స్ వుండగా, బ్యూటీపార్లర్లు, బ్యూటీకోర్సుల్లో శిక్షణ పొందేవారు వాడేందుకు ప్రత్యేకంగా తయారుచేసినవి వున్నాయి. ఫేషియల్ చేయించుకునే ముందు, ఆ తర్వాత కూడా వేపరైజర్స్ ద్వారా ముఖానికి ఆవిరి పడుతుంటారు. అందం కోసం, సౌందర్య సాధనాలుగా మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగానూ ఇవి ఎంతగానో పనికివస్తాయి. జలుబు, సైనస్, అలర్జీ తదితర సమస్యలతో బాధపడుతున్న వారు వీటిని ఉపయోగించి ఉపశమనం పొందవచ్చు. నీళ్లలో యూకలిప్టస్ ఆయిల్‌నుగానీ, ఆల్మండ్, ఆమ్లా, బ్రాహ్మీ ఆయిల్స్‌ను వేపరైజర్స్‌లో వుంచి ఆవిరిపట్టుకోవడం వల్ల తుమ్ములు, జలుబు, అలర్జీ, సైనస్ సమస్యల నుండి కొంత ఉపశమనం పొందేందుకు అవకాశం వుందని బ్యూటీషియన్లు, వైద్యులు చెబుతున్నారు. ఏ సౌందర్య సాధనాలైనా, ఉత్పత్తులనైనా క్రమ పద్ధతిలో, నిర్ణీత సమయంలో వాడటం ద్వారా వాటి ఫలితాలు కనపడతాయన్నది నిపుణుల అభిప్రాయం. బజారులో దొరికే ఈ వేపరైజర్స్‌ను ఉపయోగించడం వల్ల అటు అందానికి అందం, ఇటు ఆరోగ్యానికి మేలు చేకూరుతుండడంతో ఇటీవల కాలంలో వీటిని కొనేవారి సంఖ్య ఎక్కువైందని చెబుతున్నారు వ్యాపారులు. టు ఇన్ వన్‌గా పనికి వచ్చే ఆవిరి పరికరాలు అన్ని రకాల ఫ్యాన్సీ షాపుల్లో దొరుకుతున్నాయి.



# వంటింట్లో సిరామిక్ వస్తువులు

గృహిణులకు వంటింటి నేస్తాలుగా, నేటి ఆధునిక కాలంలో సిరామిక్ వస్తువులు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. ప్రతి ఇంటిలో పోపు, జీలకర్ర, ఆవాలు, పంచదార తదితర సామగ్రి పెట్టుకొనేందుకు పాత కాలంలో మసాలాపెట్టెలు వుండేవి. వాటిలో ఇలాంటి చిన్న చిన్న నిత్యావసర సరుకు లన్ని వేసి వుంచేవారు. అవసరమైనప్పుడు ఎక్కడ పెట్టామా అని డబ్బాలు వెతుక్కోకుండా, అన్నీ ఈ మసాలా పెట్టెల్లో పెట్టి వుండేవారు. అయితే రాను రాను ప్లాస్టిక్ ప్రపంచం విస్తరించడంతో, వీటి స్థానంలో చిన్న చిన్న ప్లాస్టిక్ డబ్బాలు వచ్చాయి. ఈ ఆధునాతన కాలంలో వాటికి కూడా కాలం చెల్లిపోయింది. మరింత అందంగా, నాణ్యంగా, కళాత్మకంగా వుండే సిరామిక్ వస్తువులు మార్కెట్లో వున్నాయి. చూసేందుకు ఎంతో ముచ్చటగా వుండే ఈ సిరామిక్ వస్తువులను కొనుగోలు చేసేందుకు గృహిణులు ఆసక్తి చూపుతున్నారు. చిన్న జాడీల రూపంలో వుండే ఈ సిరామిక్ వస్తువులు అందంగా చిత్రాలను అలంకరించుకొని వుంటున్నాయి. మలేషియా తదితర దేశాల నుంచి సైతం దిగుమతి చేసుకొనే ఈ వస్తువులు కళాత్మకతను ప్రతిబింబించేలా వుంటున్నాయి. ఎన్నెన్నోరంగులు, డిజైన్లతో వుండే ఈ వస్తువుల ఖరీదు ఆయారకాలను బట్టి వుంటున్నాయి. సాల్ట్, పెప్పర్ వేసుకొనేందుకు ప్రత్యేకంగా సిరామిక్ వస్తువులు దొరుకుతున్నాయి. కిచెన్ రూముల్లో కప్‌బోర్డుల మధ్య, డైనింగ్ టేబుళ్ల మధ్య సిరామిక్ వస్తువులు మరింత అందంగా కన్పిస్తున్నాయి. రెండు మూడు జాడీలను కలిపి ఒక స్టాండ్ మీద లభ్యమయ్యేలా తయారు చేసినవి దొరుకుతున్నాయి. చిన్న వస్తువులు ఇరవై రూపాయల నుంచి ఐదు వందల రూపాయల వరకు దొరుకుతున్నాయి. వంటింటిని కొత్త అందంగా వుంచుకోవాలనుకొనే వారు సిరామిక్ వస్తువులు కొనుగోలు చేయవచ్చు.

## నాకెవరూ లేరు పోటీ!



ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం' ఐటమ్‌సాంగ్‌తో తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య నటిగా మారిన అభినయశ్రీ దూకుడు కాస్త తగ్గింది. ఐటమ్ పాటలతోపాటు క్యారక్టర్ నటిగా నటిస్తుంది. రూటు మార్చుకొన్నట్లుందే అంటే; అవునండీ ఇదే చేయాలి అనే నియమాన్ని పెట్టుకోలేదు. అందువల్లే "పైసాలో పరమాత్మ" చిత్రంలో నటనకుగాను ఉత్తమ హాస్య నటిగా నంది అవార్డు వచ్చింది. ఈ పరిశ్రమలో ఎవరు ఎవరికీ పోటీకారు. ముమైత్‌ఖాన్‌కు నాకు మధ్య పోటీనేలేదు. మేమిద్దరం ఎవరు పనివాళ్ళు చేసుకొంటున్నాం. ముమైత్ రాక ముందు నుంచి నేను సినిమాలు చేస్తున్నాను. డిమాండ్ తగ్గి క్యారక్టర్ వేషాలు వేస్తున్నాననే వ్యాఖ్యలు అర్థరహితమైనవి. ఇది వరకు ఐటమ్ సాంగ్స్‌లో నేనొక్కదానినే కనిపించే దాన్ని. ఇప్పుడిద్దరం. ఇదే మార్పని అభినయశ్రీ చెప్పుకొచ్చింది.

## మారిన సుస్మిత



హీరోయిన్‌గా పలుపాత్రలు సమర్థవంతంగా పోషించిన అందాల నటి సుస్మితాసేన్ కొత్త అవతారం ఎత్తింది. మన్మోహన్ దేశాయ్ కుమారుడు కేతన్ దేశాయ్‌తో కలిసి ఓ సినిమాను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాణీ లక్ష్మీబాయి పాత్రలో నటిస్తూనే ఈ సినిమాకు నిర్మాతగా మారనుంది. ఇందులో బ్రిటీష్, భారతీయ నటీనటులు వుంటారు అని సుస్మితా చెబుతోంది. ఈ చిత్రంలో పాత్రలు హిందీతో పాటు ఉర్దూలో కూడా మాట్లాడా లట. దీనికోసం సుస్మితా ఉర్దూ నేర్చుకొంటుంది. ఈ పాత్ర తన పేరుప్రతిష్ఠలు పెంచుతుందని సుస్మితా విశ్వసిస్తుంది.

## సంతోషంగా వున్నా!



లగాన్, మున్నాభాయ్ ఎంబిబిఎస్, సంతోషం చిత్రాల హీరోయిన్ గ్రేసీసింగ్ అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్ ప్రేక్షకుల అభిమానాన్ని పొందింది. కెరీర్ పరంగా మంచి రికార్డువున్న ఆమెకు ఈ మధ్య అవకాశాలు తగ్గాయి. ఈ విషయమై ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమె దగ్గర ప్రస్తావిస్తే అందరూ అనుకుంటున్నట్లుగా నేను పరిశ్రమ వదలి ఎక్కడికీ వెళ్ళలేదు. హీరోయిన్లకు పరిశ్రమలో కొంత గ్యాప్ రావడం సహజమే. సినిమాల్లో హీరోలదే పైచేయి. ప్రతి విషయం వారిపైనే ఆధారపడి వుంటుంది. దీనికి కారణాలు చాలానే వుంటాయి. కథల పాత్ర కూడా ఇందులో కీలకం. స్త్రీల పాత్రలకు సినిమాల్లో పెద్ద ప్రాముఖ్యత వుండదు. పరిశ్రమలో నేను అడుగుపెట్టగానే పెద్ద హీరోలతో పనిచేశా. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంతోషంగా వున్నానని చెప్పుకొచ్చింది.



## ప్రేమ ఎంత మధురం

తెలుగమ్మాయి, బాలీవుడ్‌లో హీరోయిన్‌గా స్థిరపడ్డ సమీరారెడ్డి ఈ మధ్య ప్రేమ గూర్చి పెద్ద ఉపన్యాసాలే ఇస్తుంది. ప్రేమలో రకాలు, ప్రేమలో మంచిచెడ్డల గురించి సవివరంగా చెబుతుంది. ప్రేమ మీద ఇంత ప్రేమ హఠాత్తుగా సమీరాకు ఎందుకొచ్చిందనీ ఈ ప్రేమ సందేశాలు విన్న వాళ్ళందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ జీవితంలో చిరస్థాయిగా నిలిచి పోయేది ప్రేమ ఒక్కటే. సృష్టిలో తియ్యనైనది, కన్నతల్లిలా లాలించేది... పాలించేది ప్రేమే. ప్రేమ ఏమీ ఆశించదు.... శాసించదు ప్రేమిస్తోంది అంతే అంది. నాకు ఎవరిమీదా ఈర్ష్యాద్వేషాలు లేవు. ఉన్నదల్లా ప్రేమ ఒక్కటే. నాకు ప్రేమించడం ఒక్కటే తెలుసు. ప్రేమంటే యువతీ, యువకుల మధ్య వుండే ఆకర్షణ కాదు. అది తల్లి ప్రేమ కావచ్చు. మూగజీవాల మీద ప్రేమ కావచ్చు. ప్రేమ తరగని ఆస్తి. పంచుకుంటూ పోతే పెరుగుతోంది తప్ప తగ్గదని ప్రేమతో చెప్పింది.

## పున్నమినాగులా ముమైత్



ఐటెంగాళ్‌గా తెలుగు పరిశ్రమలో ప్రవేశించి హీరోయిన్ అయిన ముమైత్‌ఖాన్ నటించిన మైసమ్మ ఐపిఎస్, మంగతాయారు టిఫిన్ సెంటర్ చిత్రాలు విజయం సాధించకపోయినా మరో చిత్రంలో ఆమెకు హీరోయిన్ ఛాన్స్ దక్కింది. ఈ చిత్రం పేరు పున్నమినాగు. నెల్లూరీయుడు కోదండ రామిరెడ్డి ఈ చిత్రానికి దర్శకుడు. పున్నమినాగు గతంలో చిరంజీవి కెరీర్ మలుపు తిప్పిన చిత్రం. కొత్త పున్నమినాగుకు యండమూరి వీరేంద్రనాథ్ కథను సమకూర్చారు. ఉగాది రోజున షూటింగ్ మొదలైన ఈ చిత్రంలో రాజీవ్ కనకాల హీరో. కోందరామిరెడ్డి, యండమూరిల కాంబినేషన్‌లో వచ్చిన అభిలాష, ఛాలెంజ్, రాక్షసుడు, దొంగ మొగుడు, మరణ మృదంగం సూపర్ హిట్ అయ్యాయి. పున్నమినాగు ఆ బాటనే నడుస్తుందందామా?



మేయర్ మీద దౌర్జన్యానికి దిగిన భానుశ్రీ చేతిని తతిమా వారు ప్రక్కకు తీస్తున్న దృశ్యం; కార్పొరేటర్ మగ ధీరులు మేయర్‌ను కొట్టడానికి ఎట్లా చేతులెత్తుతున్నారో చూడండి.



స్పృహ తప్పి కుర్చీ మీద వాలిపోతున్న మేయర్ పులిమి శైలజ.

## మేయర్‌పై దౌష్ట్యం

మొదటి పేజీ తరువాయి

వూపిరాడలేదు. దాదాపు పదిహేను నిముషాల పాటు ఈ ద్రౌపదీ పరాభవ దృశ్యాలు నిరంతరాయంగా నడిచాయి. సమావేశంలో గొడవ జరగవచ్చునన్న సమాచారంతో, బందోబస్తుకు వచ్చిన పోలీసులు నిస్సహాయంగా చూస్తూ నిలబడిపోయారు. ఒక మహిళా కానిస్టేబిల్ మాత్రం ఈ ఘోరం చూడలేక, మేయర్ రక్షణకు వచ్చి, కార్పొరేటర్లను పక్కకు లాగింది. అయితే భానుశ్రీ పోలేరమ్మ అవతారమెత్తి, ఆ కానిస్టేబిల్‌ను కొట్టి, దూరంగా నెట్టి వేశారు. మేయర్ సంగతి సరే, తమ కానిస్టేబిల్ మీద దౌర్జన్యం జరుగుతున్నా అక్కడే నిలబడి వున్న పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎవరూ ముందుకు వచ్చే సాహసం చేయలేదు. తామేమాత్రం చొరవ చూపినా ఎమ్మెల్యే ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందన్న భయం వారి చేతులు కట్టి పడవేసినట్లుంది. ఎమ్మెల్యే కోపగించుకున్నాడంటే, పక్క రోజుకల్లా బదలీ వుత్తర్వులు చేతికి అందడం పోలీసు అధికారులందరికీ అనుభవం కాబట్టి మౌనవ్రతం పాటించారు వారు.

శారీరకంగా, మానసికంగా ఎదురైన ఒత్తిడి తట్టుకోలేక ఆ గుంపు మధ్యలోనే మేయర్ కుప్ప కూలి పోయారు. కార్పొరేషన్ సిబ్బంది ఆమెకు మంచి నీళ్లు ఇచ్చి, సేద దీర్చి, డాక్టరును రప్పించారు. మేయర్ బ్లడ్ ప్రెషర్ గతి తప్పి పోయిందని డాక్టర్ చెప్పడంతో, కమీషనర్ వెంటనే అంబులెన్స్ రప్పించి, ఆస్పత్రికి తరలించారు.

### రౌడీ రాజ్యం నడపాలనుకొంటున్నారా?

ఎంత హేయమైన పరిస్థితి ఇది? ఐదు లక్షల మంది పౌరులకు ప్రతినిధి అయిన మహిళా మేయర్ మీద దౌర్జన్యం చేయడం ఎక్కడి సంస్కృతి? మనం నాగరిక సమాజంలో వున్నామా? ఆటవిక రాజ్యంలో బ్రతుకుతున్నామా? రాజకీయాలలో స్పర్థలు వుండవచ్చు. అది సహజం. ఒక్కొక్కసారి స్వంత పార్టీ వారినే శత్రువులుగా చూడడం కూడా సర్వసాధారణం. కానీ అందుకోసం మానం, మర్యాదలు వదలిపెట్టి, సిగ్గు బిడియాలు విడిచిపెట్టి, సభ్యతా సంస్కారాలు వదలిపెట్టి వీధి రౌడీల వలె, బజారు మనుషుల వలె ప్రవర్తించడం ఎట్లా సమర్థనీయం? రాజకీయంగా తమ మాట వినని వారిని, తమకు సరిపడని వారిని కొట్టి, తిట్టి, దౌర్జన్యం చేసి, దాడులు జరిపి లొంగదీసుకోవాలనే క్రిమినల్ మనస్తత్వాన్ని ఎమ్మెల్యే స్థాయి నేతలు అలవర్చుకోవడం ఎంత ఘోరమైన విషయం? నెల్లూరులో రౌడీ రాజ్యాన్ని నడపాలనుకొంటున్నారా?

### దృతరాష్ట్రులౌతున్న జిల్లా కాంగ్రెస్ నేతలు

నెల్లూరు కార్పొరేషన్‌లో ఏమి జరుగుతున్నదో, ఎందుకు జరుగుతున్నదో జిల్లా ప్రజలందరికీ తెలుసు. కాంగ్రెస్ నేతలకు మరింత బాగా తెలుసు. జిల్లా నుంచి ఇద్దరు రాష్ట్ర మంత్రులున్నారు. ఒక కేంద్ర మంత్రి వున్నారు. నాయకులకే నాయకుడనదగిన నేదురుమల్లి జనార్దనరెడ్డి గారున్నారు. ఎమ్మెల్యేలున్నారు. కానీ ఏ ఒక్కరు కూడా పార్టీ ప్రతిష్టను బుగ్గి చేస్తున్న పోకడలను ప్రశ్నించడానికి, సరిదిద్దడానికి ప్రయత్నం చేయడం లేదు. ఆనం వారి జోలి మనకెందుకులే అన్న నిర్లిప్తతతో దృతరాష్ట్రుల వలె వుండిపోతున్నారు. ఈ నీచపు ప్రవర్తనల వల్ల నష్టపోయేది ఒక్క వివేకానందరెడ్డి మాత్రమే కాదు, మొత్తం పార్టీ అన్న స్పృహ వారిలో కలగడం లేదు.

### వీళ్లకు భార్యలు తిండెట్లా పెడుతున్నారు?

మేయర్ పులిమి శైలజ మీద ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఎందుకు కత్తి కట్టాడో నెల్లూరులో పసి పిల్లవాడిని అడిగినా చెప్తాడు. తనకు ఇష్టురాలైన భానుశ్రీని ఆ కుర్చీలో కూర్చోబెట్టి, ముచ్చట తీర్చాలన్న ఏకైక వాంఛతో ఇంతకు దిగజారి పోతున్నాడు వివేకా. ఆయన వ్యసనాల కోసం తమను మేయర్ మీదకు రెచ్చగొడుతున్నాడన్న విషయం ప్రతి కాంగ్రెస్ కార్పొరేటర్‌కూ బాగా తెలుసు. ఆ లక్ష్యంతో తమకు చెప్పే పనులు చేయడం అంటే దావలు పరిచి, వాకిలి బయట కావలా నిలబడడం కంటే నీచమని వీరికి తెలుసు. కానీ ఎమ్మెల్యే మాట కాదంటే, ఆయన విసిరే కుక్క బిస్కెట్ల వంటి కాంట్రాక్ట్ పనులు, లంచాల కమీషన్లు దక్కవు. ఆ కక్కుర్తితో తమ ఆత్మాభిమానాన్ని చంపుకుని పడుపు వృత్తిలో వున్న వ్యభిచారిణుల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. ఇంత నీచపు బుద్ధులు అలవర్చుకున్న కార్పొరేటర్లకు ఇంట్లో వారి సతీమణులు తిండి ఎట్లా పెడుతున్నారో అర్థం కావడం లేదు. ఎమ్మెల్యే మెహర్బాని కోసం మహిళల మీద బహిరంగ దౌర్జన్యాలకు తెగబడుతున్న ఈ దగుల్బాజీలకు ఇంట్లో కాదు, సమాజంలోనే స్థానం ఇవ్వడం నేరం అవుతుంది.


పలు వరుసలు హెచ్చు తగ్గులున్న యువతీ, యువకులకు గొప్ప శుభవార్త!

పలు వరుసలు హెచ్చు తగ్గులు సరిచేయు సూపర్ స్పెషలిస్ట్



డా॥ దివ్యారెడ్డి MDS గారిచే

(కన్సల్టెంట్ : అపోలో డెంటల్ హాస్పిటల్స్, చెన్నై)

"వేసవి సెలవుల" సందర్భంగా

అతి తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో

"ఫిక్స్‌డ్ క్లిప్స్" (Straight wire technique)

అమర్చబడును



డా॥ జి. కొండారెడ్డి

సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

శంకరాగ్రహారం, బృందావనం, నెల్లూరు -1.

ఫోన్ : 0861 - 2327235





అభిమానించారు!

ఆదరించారు!!

ఆశీర్వదించారు!!!

మీ దీవెనలే మా ఉత్సాహానికి స్ఫూర్తిగా...

మీకు నచ్చే మరెన్నో నూతన వెరైటీ ఆభరణాల మేలు కలయికతో...

ఆచారివీధిలో మా నూతన షోరూం శుభప్రారంభం.

ప్రారంభతేది :
21-04-2008
సోమవారం
సమయం :
ఉదయం 9-00 గం॥లకు

ప్రారంభకులు :
శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
శాసనసభ్యులు, నెల్లూరు



గోల్డ్ ప్యాలెస్

100% BIS 916 HALLMARK SHOW ROOM

రాజ్ రాజేంద్ర టవర్స్, 23/971-1, ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ సెంటర్, నెల్లూరు. ఫోన్: 0861 - 2331133, 2327611

అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం!


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.